జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 31 అక్టోబర్ 2026 పేజీలు:20

మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు గ్రహీత కోటియా నాయక్ కు ఘన సన్మానం

మిర్యాలగూడ, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):
మిర్యాలగూడ పట్టణానికి చెందిన జాతీయ మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు గ్రహీత ధీరావత్ కోటియ నాయక్ ను గురువారం పలు కుల, విద్యార్థి సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.

వివరాలు 2లో

బియ్యం ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు..!

- మిల్లర్స్ ను కోరిన కలెక్టర్ బి. చంద్రశేఖర్

- దాక్షాయిని మిల్లు తనిఖీ

మిర్యాలగూడ, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):
ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైస్ మిల్లర్లు బియ్యం ఎక్కువ ధరకు అమ్మకుండా తగ్గించి అమ్మాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మిల్లర్లను కోరారు. శుక్రవారం అయన మిర్యాలగూడ పట్టణం సమీపంలోని దాక్షాయిని పార్ బాయిల్డ్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో బియ్యం తయారీ విధానం, ప్యాకింగ్, ట్రాన్స్పోర్ట్ ,తదితర వివరాలను పరిశీలించారు.

వివరాలు 2లో

మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలి

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ఆలేరు, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)
మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని వివిధ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ శ్రీ అనురాగ్ జయంతి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా శుక్రవారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామ సంఘం (సంఘబంధం) సమావేశం మరియు మహిళా సంఘాల సభ్యుల స్క్రీనింగ్ క్యాంపును జిల్లా కలెక్టర్ సందర్శించి,

వివరాలు 2లో

అడ్డదారుల్లో ప్రభుత్వ ఉద్యోగం... పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు..!

- రిటైర్మెంట్ అయిన ఐదు నెలల తర్వాత చనిపోయిన ఉద్యోగి.. రిటైర్మెంట్ కు మూడు రోజుల ముందే చనిపోయినట్లు తప్పుడు ధృవీకరణ పత్రాలంటూ ఆరోపణ - కాసుల కక్కుర్తిలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన అధికారుల పై విచారణ జరపాలంటూ డిమాండ్

మిర్యాలగూడ, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):
ప్రభుత్వ ఉద్యోగాలలో కారుణ్య నియామక అవకాశాన్ని అడ్డుపెట్టుకొని... ఉద్యోగ విరమణ పొంది.. ఐదు నెలల అనంతరం చనిపోయిన ప్రభుత్వ ఉద్యోగి... పదవీ విరమణకు మూడు రోజుల ముందే చనిపోయినట్లుగా... కాసులతో అధికారులను మేనేజ్ చేసి ... అడ్డదారుల్లో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొంది... దర్జాగా ప్రభుత్వ ఉద్యోగం పొందాడని ఈ అక్రమ తంతు పై సమగ్ర విచారణ జరపాలంటూ బంజారా సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ సిపాయి నాయక్ గురువారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

వివరాలు 2లో

నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి!

- పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి- ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి.. - బాధితులతో స్నేహపూర్వకంగా మెలగాలి - రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి - నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

02

నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి!

మొదటిపేజీ తరువాయి

హాలియా,అక్టోబర్30(ప్రజా జ్యోతి)

నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపడుతూ, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ,నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.శుక్రవారం హాలియా పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న విధులు, రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలపై సిబ్బంది స్పందిస్తున్న తీరు, స్టేషన్ నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, సీసీ కెమెరాల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన ఆధారాలను సేకరించి, నిందితులకు చట్టప్రకారం శిక్ష పడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా మహిళలు, బాధితులకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ చూపి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలు,గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసాగించాలని తెలిపారు. అనుమానిత వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని,రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడంతో పాటు వాహన తనిఖీలు నిర్వహించి దొంగతనాలు,ఇతర నేరాలను అరికట్టాలని సూచించారు. పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఓపికగా విని, చట్ట పరిధిలో పరిష్కరించాలని ఎస్పీ పేర్కొన్నారు.గ్రామాల్లో తరచూ పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పోలీసులపై ప్రజలకు నమ్మకం, భరోసా కలిగేలా సేవలందించాలని సూచించారు.పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ,సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ తనిఖీలో మిర్యాలగూడ ఇన్‌చార్జి డీఎస్పీ రవి,హాలియా సీఐ రాఘవరావు,ఎస్ఐ సాయి ప్రశాంత్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలి

మొదటిపేజీ తరువాయి

మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, బ్యాంకు రుణాలు, సబ్సిడీలు అందిస్తోందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు తమ నైపుణ్యాలు, ఆసక్తులకు అనుగుణంగా టైలరింగ్, కిరాణా దుకాణాలు, కంప్యూటర్ కేంద్రాలు, డ్రోన్ సేవలు, వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు తదితర స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (=ాజు×) ద్వారా మహిళలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి, అర్హతను బట్టి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు బ్యాంకు రుణాలు, సబ్సిడీలు పొందేలా మార్గదర్శకత్వం కల్పిస్తామని తెలిపారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా యూనిఫామ్‌ల తయారీ, క్యాంటీన్ల నిర్వహణ వంటి ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.అలాగే, మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ) ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల కొందరి వైద్య పరీక్షల నివేదికలు ఆలస్యమైనప్పటికీ, త్వరలోనే సంబంధిత మహిళలందరికీ పూర్తి నివేదికలు అందజేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , డిపిఎం ప్రభాకర్ , తాసిల్దార్ ఆంజనేయులు ,ఎంపీడీఓ సత్యంజనేయప్రసాద్, ఏపిఎం సత్యనారాయణ , గ్రామ సర్పంచ్ మంజుల , మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత , సి సి లు సరస్వతి,రాణెమ్మ, పంచాయతీ సెక్రటరీ శ్రావణ్ రెడ్డి , మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు గ్రహీత కోటియా నాయక్ కు ఘన సన్మానం

మొదటిపేజీ తరువాయి

సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, గిరిజన సమస్యలపై పోరాడుతున్న కోటియా నాయక్ సేవలను గుర్తిస్తూ ఇటీవల ఆయనకు జాతీయ అవార్డు రావడం పట్ల అభినందనలు తెలిపారు. ముందు ముందు మరిన్ని ప్రజా ఉపయోగకరమైన పనులు నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్, విహెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్ ఖాన్, ఎల్ హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు ఇస్లావత్ సైదా నాయక్, జీవీఎస్ రాష్ట్ర నాయకులు లావూరి రవీందర్ నాయక్, ధీరావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

అడ్డదారుల్లో ప్రభుత్వ ఉద్యోగం... పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు..!

మొదటిపేజీ తరువాయి

స్థానికంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) గా పనిచేసిన చామకూరి వెంకటేశ్వర్లు 2025వ, సంవత్సరం మే 31న ఉద్యోగ విరమణ పొందాడని తెలిపాడు. ఆపై సూర్యాపేట జిల్లాలోని తన సొంత ఊరు లో 2025,నవంబర్ 17 వ, తారీఖున చనిపోయాడని, కానీ 2025 మే 28న, ఉద్యోగ విరమణకు మూడు రోజులు ముందే నల్లగొండలో చనిపోయినట్లుగా అతని కుమారుడు చామకూరి రాజు మున్సిపాలిటీ నుండి మరణ ధ్రువీకరణ పత్రం తీసుకుని అది ఉన్నతాధికారులకు సమర్పించి, కారుణ్య నియామకం కింద దామరచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆఫీస్ సబార్డినేటుగా ప్రభుత్వ ఉద్యోగం పొందినట్లుగా సిపాయి నాయక్ ఆరోపిస్తున్నాడు. తప్పుడు మరణ ధ్రువీకరణ పొందేందుకు మున్సిపల్ అధికారులకు పెద్ద మొత్తంలో ముట్ట చెప్పి తప్పుడు ధృవీకరణ పొందాడని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నాడు. చామకూరి వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ పొందిన విషయం సంబంధిత వైద్య,ఆరోగ్య శాఖ అధికారులకు తెలిసినప్పటికీ, కింది స్థాయి నుండి జిల్లా వైద్యశాఖ అధికారి వరకు భారీ ఎత్తున ముడుపులు స్వీకరించి దొడ్డిదారిలో చామకూరి రాజుకు ప్రభుత్వ ఉద్యోగం కట్టబెట్టారని సిపాయి ఆరోపణలు వ్యక్తం చేస్తున్నాడు. ఈ అక్రమ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరిపి తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇచ్చిన అధికారులతో పాటు, పూర్తిస్థాయి విచారణ జరుపకుండానే ఉద్యోగం కల్పించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపాయి నాయక్ డిమాండ్ చేశాడు. ఇదే అంశం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరపాలని కోరినట్లు వెల్లడించాడు. ఈ ఆరోపణల పై వివరణ కోరేందుకు ప్రయత్నించగా జిల్లా వైద్యాధికారి అందుబాటులో లేరు.

బియ్యం ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు..!

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, సెక్రటరీ బాబి, మిల్లు యజమానులు జేవి ర వం ణ , తి రు వ తి రా వు ల తో మాట్లాడుతూ ఎల్ నీనో కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, అందువల్ల బియ్యం ఎక్కువ ధరలకు అమ్మకుండా ధరను తగ్గించి అమ్మాలని కోరారు . అదేవిదంగా నాణ్యమైన బియ్యం మార్కెట్లో ఉండేలా చూడాలని , బియ్యం హోల్ సేల్ , రిటైల్ అమ్మకం దారులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా బియ్యం బస్తాల బరువు,ఖాళీ బస్తాలు,లేబుళ్లు, ప్యాకింగ్, ధరలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, డిఎస్ఓ వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, తదితరులు ఉన్నారు.

ఫార్మసిస్ట్ నాగరాజును పరామర్శించిన - మాజీ ఎమ్మెల్యే కిశోర్

తుంగతుర్తి, అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన ఫార్మసిస్ట్ తునికి నాగరాజుకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో వెన్నుపూసకు గాయమై చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను శుక్రవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. వారి వెంట తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతయ్య, నాయకులు గుండగాని రాములు గౌడ్, గౌడిచర్ల సత్యనారాయణ, గోపగాని శ్రీను, రమేష్ గౌడ్, వెంకన్న, రవికుమార్, నవీన్, సాయికిరణ్, పసుపులేటి చింటూ తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీ అధికారిక తీర్మానం - సర్పంచ్ బొగ్గు రవి

పెన్ పహాడ్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): ?

గ్రామంలో శాంతిభద్రతలను కాపాడటానికి, అలాగే మహిళలు, పిల్లల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించాలని గ్రామ సర్పంచ్ వగ్గు రవి పాలకవర్గం తీర్మానం చేశారు. అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపుల వల్ల గ్రామంలోని పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక, ఆరోగ్య సమస్యల బారిన పడుతూ, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయి.?కావున, గ్రామంలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు (అక్రమ మద్యం విక్రయాలు) నిర్వహిస్తే వారిపై పోలీసు, ఎక్సైజ్ శాఖల సహకారంతో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పంచాయతీ తరపున జరిమానా విధించడం జరుగుతుంది. ఈవిషయంలో గ్రామస్తులందరూ గ్రామ పంచాయతీకి సహకరించాలని, ఎక్కడైనా బెల్ట్ షాపులు నడుస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే పంచాయతీ పాలకవర్గానికి లేదా అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నామని అన్నారు.


వగ్గు రవి

విద్యార్థికి షూ లేస్ కట్టిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం

- విద్యార్థులపై ప్రేమాభిమానం చాటుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్: విద్యార్థుల పట్ల ఆప్యాయత చూపుతూ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఓ విద్యార్థికి స్వయంగా షూ లేస్ కట్టి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సంఘటన నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చోటుచేసుకుంది.పాఠశాలలో విద్యార్థులకు ఉచిత స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోగ్టా ఫైనాన్షియల్ సర్వీసెస్, యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ (వసుదైక కుటుంబం) రాజస్థాన్ సంస్థల సహకారంతో అందించిన 275 స్కూల్ బ్యాగులను ప్రభుత్వ విప్ వేముల వీరేశం విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకొని విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. వచ్చే ఏడాది జూన్ 2027 నాటికి నకిరేకల్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే. రాములు, వసుదైక కుటుంబం, కోగ్టా ఫైనాన్స్ మేనేజర్ సీహెచ్. ప్రసన్న, ఎం. శంకర్, డి. సుధీర్ రెడ్డి, వివిధ ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఇమాంపేటలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

- ఎస్సీ,ఎస్టీల హక్కులు,చట్టాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించిన అధికారులు

సూర్యాపేట రూరల్ అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):

సమాజంలో కుల వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించాలని,ఎస్సీ,ఎస్టీ వర్గాల రక్షణకు ప్రభుత్వం కల్పించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అధికారులు పిలుపునిచ్చారు.శుక్రవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇమాంపేట గ్రామ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సూర్యాపేట రూరల్ ఎస్ఐ ఎం.అనిల్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ పాల్గొని పౌర హక్కులు,ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులు,వేధింపులు,కుల వివక్షను అరికట్టేందుకు అమల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంపై వివరించారు.బాధితులకు చట్టపరంగా అందే రక్షణలు,న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు.కుల,మత వివక్షలకు అతీతంగా సమానత్వ భావనతో మెలగాలని,అంటరానితనం వంటి సామాజిక దురాచారాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.గ్రామాల్లో ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని,శాంతిభద్రతలకు సంబంధించిన ఫిర్యాదులపై పోలీస్,రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్,రెవెన్యూ శాఖల సిబ్బంది,గ్రామ పెద్దలు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

ఘనంగా దర్గా హజ్రత్ లాల్ షా వలి, బాబా ఉర్సు ఉత్సవాలు

- గంధం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న

ఎంబిటి అధికార ప్రతినిధి అంజదుల్లాహ్ ఖాన్ ఆసిఫ్ ఖాన్

భువనగిరి,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి)

తేది 30/10/2026 గురువారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక,సమద్ చౌరస్తా వద్ద గల దర్గా,హజరత్ లాల్ షా వలి బాబా రహేమాతుల్ల అలై ఉర్సు,ఉత్సవాలు అహ్మద్ జమాల్ షరీఫ్ ఫారోఖి పర్యవేక్షణ లొ ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దర్గా ముతవల్లి ఇంతియాజ్,నాయబ్ ముతవల్లి ఎండీ ఇస్తియాక్ అధ్యక్షతన పట్టణంలోని ఇస్లాంపూర మజీద్ నుండి గంధం ఊరేగింపు కల్మే షరీఫ్,నాతే షరీఫ్ ధార్మిక పాఠాలు పటిస్తూ హైదరాబాద్ మర్ఫా,డప్పు వాయి ద్యాలతో మరియు, పకీరుల విన్యాసాలతో గ్రంధం ఊరేగింపు ప్రారంభమై,ఆజాద్ రోడ్ సమద్ చౌరస్తా మీదుగా దర్గా వరకు కొనసాగింది గంధం ఊరేగింపు లో ముఖ్య అతిధులుగా ఎంబిటి పార్టీ అధికార ప్రతినిధి అంజదుల్లాహ్ ఖాన్ ఆసిఫ్ ఖాన్, గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ పట్టణ సీఐ, పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గంధం లో పాల్గొనడం చాలా సంతోషం గా ఉందని అన్నారు.గంధం అనంతరం దర్గాలో పూల చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు జరిపి అనంతరం అన్నదాన కార్య క్రమం నిర్వహించారు.అలాగే దర్గా ముతవల్లి ఇంతియాజ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఎంతో ప్రాముఖ్యత గల దర్గా హజరత్ లాల్ షా వలి బాబా దర్గా,వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్గా దీవెనలు పొందుతా రని వారు ఈ సందర్భంగా తెలియ జేశారు.భువనగిరి పట్టణంలో జరుగుతున్న, ఉర్సు ఉత్స వాలు శాంతి మార్గాలను మరియు,ప్రజల మధ్య ఐక్యతను పెంచు తుందని వారు అన్నారు. పట్టణంలో కులమతాలకు అతీతంగా ఉర్సు, ఉత్సవాలలో భక్తులు పాల్గొని,దేవుని యొక్క కృపకు పాత్రులు, అవుతున్నారని.ప్రతి పౌరుడు,శాంతి మార్గంలో నడిచి శాంతియుత వాతావ రణాన్ని,నెలకొల్పాలని వారు ఈ సందర్భంగా అన్నారు.అన్ని మతాలు శాంతియుతను నేర్పుతుంది శాంతి తోనే అభివృద్ధి సాధ్యమని సమ సమాజ నిర్మాణానికి ఇది చాలా దోహదపడుతుందని వారు అన్నారు.అలాగే ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి జిల్లా కలెక్టర్ కి డి,ఎస్పీమరియు వైస్ చైర్ పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్వర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ అలాగే పోలీస్ సిబ్బంది కి మున్సిపల్ కమిషనర్ కి శానిటేషన్ ఇన్స్పెక్టర్ కు వివిధ డిపార్ట్మెంట్ ల వారికి ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు.ఈ కార్య క్రమంలో అమీన్ మెమన్ సయ్యద్ రఫీఖ్, ఎండీ ఫర్హాన్ అలీ ఖాద్రి ఎండీ కలీం,ఎండీ ఫాజిల్,ఎండీ అమాన్ ఎండీ సైఫ్ ఎండీ కాశిఫ్ కామ్రాన్ హుస్సేన్ రేయ్యాన్ ఫాజిల్ ఖాజా,అజీజ్, అమీన్ మెమన్ రాషెద్ వసీమ్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

వనరులను పొదుపుగా వాడుకుందాం....
ఎల్ నినో పరిస్థితులను సమిష్టిగా ఎదుర్కొందాం..!

తన వేతనం డబ్బులతో తాగునీరు,పెరుగన్నం ఏర్పాటు చేస్తా

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

నీటి సంరక్షణ చర్యలు ప్రతి ఒక్కరూ చేపట్టాలి

పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

మిర్యాలగూడ లో ఎల్ నినో పరిస్థితులపై అవగాహన సదస్సు

మిర్యాలగూడ, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):

ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులందరి సమిష్టి కృషితో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొందామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్ ఆర్) అన్నారు.శుక్రవారం మిర్యాలగూడ పట్టణం లోని మినీ రవీంద్ర భారతి కళా వేదికలో 'ఎల్ నినో ప్రభావం-తీసుకోవాల్సిన చర్యలపై ' ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో తీవ్ర ప్రభావం చూపిస్తున్న దృష్ట్యా రాబోయే రోజుల్లో మనుషులు ,పశు సంపదనురక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయం, నీటిపారుదల,తాగునీరు, విద్యుత్ రంగాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులందరూ గ్రామాలకు వెళ్లి ప్రజలను చైతన్యం చేయాలనిపిలుపునిచ్చారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 198 గ్రామపంచాయతీలు, 48 మున్సిపల్ వార్డుల్లో క్షేత్రస్థాయిలో ఎల్ నినో ప్రభావం పై విస్తృతంగా తెలియజేసి నీరు, విద్యుత్తు, భూగర్భ జలాలు పొదుపుగా వాడేలాచూడాలన్నారు. ఎల్ నినో తీవ్రం కాకముందే జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తే రాబోయే కాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉంటారని అన్నారు.

యాసంగిలో వరి వద్దు :-

నాగార్జునసాగర్ నుండి నీరు ఇచ్చే అవకాశం లేనందున రైతులు అప్రమత్తంగా ఉండి యాసంగి లో వరి పంట వేయవద్దని,ఆరుతడి పంటలు వేయాలని కోరారు.గ్రామాలు ,మున్సిపాలిటీ లలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, పశుగ్రాశం కొరత రాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు తమ వద్ద ఉన్న పశు గ్రాసాన్ని డబ్బుల కోసం ఇతరులకు అమ్మకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు.

నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలి :-

వి బి జి రాంజీ కింద వాననీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, ఇంకుడు గుంతలు,ఊటకుంటలు ఏర్పాటుచేయాలన్నారు. బస్టాండ్లు,జనసమ్మర్ధం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు.

జనవరి నుండి ఉచిత తాగునీరు, పెరుగన్నం ఏర్పాటు :-

వచ్చే జనవరి నుండి బిఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా తన 12 నెలల జీతంతో ప్రజలకు తాగునీటితో పాటు, పెరుగన్నం ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తెలిపారు. సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలోనే ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. దామరచర్ల పెద్ద చెరువును మూసి నీటితో నింపాలని జిల్లా కలెక్టర్ ను కోరారు .

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నీరు, విద్యుత్తు పొదుపుగా వాడాలని,యాసంగిలో వరి వేయవద్దని, పంటల మార్పిడి పాటించాలని, జొన్నలు ,పెసర్లు, మినుములు వంటి పంటలు వేసుకోవాలని కోరారు. వి.బి.జి రాంజీ కింద ఫీడర్ ఛానళ్లు చేపట్టాలని,అలాగే నీటి నిలువకట్టడాలు చేపట్టాలన్నారు.

ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలి జిల్లా కలెక్టర్ :-

ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి వరకు మంచి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సర్పంచులు, గ్రామ కార్యదర్శులు గ్రామాలలో నీటి వనరులను ఆడిట్ చేయాలని, గ్రామాలలో ఏ వనరులు ఉన్నాయి, ఎన్ని రోజులు నీళ్లు వస్తాయోవిశ్లేషించాలని, నీటి లీకేజీలు లేకుండా, నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటివనరులను కాపాడుకోవాలని, వివిజి రాంజీ కింద ఇంకా ప్రారంభం కాని పనులన్నింటిని వెంటనే ప్రారంభించాలని, నీటి నిలువ కట్టడాలు, కూలీలు ఎక్కువగా అవసరమయ్యే పనులు చేపట్టాలని,గ్రామాలలోని ప్రజలందరికీ సాధ్యమైనంతవరకు పని కల్పించాలని ఆదేశించారు.రైతు వేదికలలో ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని , శుక్రవారం రైతుల అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని, వాటిని రైతులు ఉపయోగించుకోవాలన్నారు.డిమాండ్ ఉన్న పంటలే సాగు చేయాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలుతీసుకుంటామని, డిమాండ్ ఉన్న పంటలకే మంచి ధర వస్తుందన్నారు. ప్రతి ఒక్కరు నీటి పొదుపు సూత్రాలుపాటించాలని, నీటిని వృధా చేయవద్దని, ఇంటి పై పడ్డ ప్రతి వర్షం నీటిని నీటి నిల్వ కట్టడాలు,సోక్ పిట్లు ,వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ కు మళ్లించాలని, విద్యుత్తును పొదుపు చేయాలని,ఎల్ నినో పరిస్థితులు,దాని ప్రభావం, తదనంతర పరిస్థితులపై వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ,సర్పంచులు, అధికారులు, గ్రామ కార్యదర్శులు గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి,ఎల్ నినో , దాని ప్రభావం ప్రత్యామ్నాయ చర్యలు, తీసుకోవాల్సిన కార్యక్రమాలపై వివరించారు.వ్యవసాయ,భూగర్భ జలాలు, ఉద్యాన, తాగునీటి గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు ఎల్ నినో నేపథ్యంలో వారి శాఖల ద్వారా రానున్న రోజుల్లో అమలు చేసే కార్యక్రమాలపై వివరించారు.ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి,మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష ,కమిషనర్ శ్రీజ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ ఎస్ఐగా దగ్గుల క్రాంతి కుమార్ బాధ్యతల స్వీకరణ

నల్లగొండ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

కట్టంగూర్ పోలీస్‌స్టేషన్‌లో పరిపాలనా మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన స్టేషన్‌హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ)గా దగ్గుల క్రాంతి కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన మునుగోటి రవీందర్ బదిలీపై వీఆర్‌కు వెళ్లడంతో ఆయన స్థానంలో క్రాంతి కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్‌హెచ్‌ఓ క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.

జలసిరి పనుల పరిశీలన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ఆలేరు అక్టోబర్ 30(ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వి బి జి ఆర్ ఏ ఎం జి పథకంలో భాగంగా జలసిరి కార్యక్రమం కడ కంచి స్వామి భూమిలో చేపడుతున్న ఫారం పండు నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణతో పాటు రైతులు ఆదాయ వృత్తికి దోహదపడే వివిధ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. మునగ తోటల పెంపకం ఫారం పండ్ల నిర్మాణం ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ల నిర్మాణం బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల ఏర్పాటు పశువుల షెడ్ల నిర్మాణం పశువులకు నీటితోట్ల ఏర్పాటు వంటి పనులను చేపట్టుకోవాలని రైతులకు కూలీలకు వివరించారు. కూలీలు రోజుకు 308 రూపాయలు కూలి లభించే విధంగా నిబంధనాల ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లోని చెరువుల్లో కూడిక తీర్థ పరులు చేపట్టడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చని తద్వారా భూగర్భ జలాల అభివృద్ధికి వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ తరహా నీటి సంరక్షణ గ్రామీణ అభివృద్ధి పనులను అన్ని గ్రామపంచాయతీలో ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక ఉప సర్పంచ్ శశిరేఖ, డిఆర్డిఓ నాగిరెడ్డి, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తాసిల్దార్ ఆంజనేయులు, ఏపీఓ అరుణకుమారి, ఇన్చార్జి ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రామచంద్రయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మానస, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్ల యువతికి బ్రెయిన్ స్ట్రోక్... యశోదా వైద్యుల చికిత్సతో తప్పిన ప్రాణగండం..

తీవ్రంగా దెబ్బతిన్న మెదడు.. కుడిచేయి, కాలు చచ్చుబడిన వైనం..

5 మిల్లీమీటర్లకు మిడ్‌లైన్ షిఫ్ట్.. పొటాషియం స్థాయి 1.8కు పడిపోయినా ప్రాణాలు కాపాడిన వైద్యులు..

హార్మోన్ల సమస్యలపై మరిన్ని పరీక్షలు అవసరం..ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ జయాదిత్య ఘోష్స్ట్రోక్‌కు వయసుతో సంబంధం లేదు, అప్రమత్తతే రక్షణ..

న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్

నల్గొండ అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి):

చిన్న వయసులోనే బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై ప్రాణాపాయ స్థితికి చేరుకున్న 20 ఏళ్ల యువతికి హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అధునాతన వైద్య చికిత్స అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. అకస్మాత్తుగా మాట కోల్పోవడంతో పాటు కుడిచేయి, కుడికాలు పూర్తిగా కదలకుండా పోవడంతో ఆసుపత్రికి తీసుకురాగా, పరీక్షల్లో మెదడులో తీవ్రమైన ఇస్కీమిక్ స్ట్రోక్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.బ్రెయిన్ స్కానింగ్‌లో ఎడమవైపు యాంటీరియర్ సెరిబ్రల్ ఆర్టరీ (ఏసీఏ) పరిధిలో రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడి, మెదడులోని ఫ్రంటోపారియటల్ ప్రాంతం దెబ్బతిన్నట్లు నిర్ధారించారు. స్ట్రోక్ తీవ్రతతో మెదడు మధ్యరేఖ కుడివైపునకు 5 మిల్లీమీటర్లు పక్కకు జరిగినట్లు గుర్తించారు. ప్రారంభ పరీక్షల్లో కుడిచేయి, కుడికాలు కండరాల శక్తి 0/5గా నమోదవడంతో పాటు మాటను వ్యక్తపరచలేని అఫేసియా సమస్య కూడా ఉన్నట్లు గుర్తించారు.దీంతో యువతిని న్యూరో ఐసీయూలో నిరంతర పర్యవేక్షణలో ఉంచి చికిత్స ప్రారంభించారు. న్యూరోసర్జన్ బృందం పరీక్షించి, శస్త్రచికిత్స అవసరం లేదని నిర్ణయించి కన్జర్వేటివ్ మెడికల్ మేనేజ్‌మెంట్ ద్వారా చికిత్స కొనసాగించింది. మరోవైపు రక్తంలో పొటాషియం స్థాయి అత్యంత ప్రమాదకరంగా లీటరుకు 1.8 మిల్లీమోల్స్‌కు పడిపోవడం, అధిక రక్తపోటు నియంత్రణలోకి రాకపోవడం, సోడియం స్థాయుల్లో హెచ్చుతగ్గులు వైద్యులకు సవాలుగా మారాయి.యువతి ఆరోగ్య పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారడంతో న్యూరాలజీ, క్రిటికల్ కేర్, నెఫ్రాలజీ, ఎండోక్రైనాలజీ విభాగాల వైద్య నిపుణులు సమన్వయంతో చికిత్స అందించారు. హార్మోన్ల సంబంధిత సమస్యలు ఉండవచ్చనే అనుమానంతో ప్రత్యేక పరీక్షలు నిర్వహించినప్పటికీ, కంజెనిటల్ అడ్రినల్ హైపర్‌ప్లాసియా, 17-ఆల్ఫా హైడ్రాక్సిలేస్ లోపం నిర్ధారణ కాలేదు.ఈ సందర్భంగా కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సూరిశెట్టి భరత్ కుమార్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే బ్రెయిన్ స్ట్రోక్ రావడం, దానికి తోడు అధిక రక్తపోటు, ఎలక్ట్రోలైట్ అసమతుల్యత వంటి సమస్యలు ఉండటంతో అన్ని విభాగాల నిపుణుల సమన్వయంతో చికిత్స అందించినట్లు తెలిపారు. కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ జయాదిత్య ఘోష్ మాట్లాడుతూ.. ఇటువంటి సంక్లిష్ట కేసుల్లో హార్మోన్ల సమస్యలపై మరిన్ని పరీక్షలు అవసరమని పేర్కొన్నారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ బి. గేయానంద్ సుధీర్ మాట్లాడుతూ.. స్కానింగ్ ఫలితాలను పరిశీలించిన అనంతరం శస్త్రచికిత్స లేకుండానే వైద్య చికిత్స ద్వారా పరిస్థితిని నియంత్రించాలని నిర్ణయించినట్లు వివరించారు. వైద్యుల సమగ్ర చికిత్సతో యువతి ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా మెరుగుపడటంతో, స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. తదుపరి న్యూరలాజికల్ ఫాలోఅప్ కొనసాగించాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా యశోదా ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ..వివిధ విభాగాల వైద్య నిపుణుల సమన్వయంతో అత్యంత సంక్లిష్టమైన కేసులకు సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. శరీరంలో అకస్మాత్తుగా ఒకవైపు బలహీనత, మాట తడబడటం లేదా మాట రాకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వయసుతో సంబంధం లేకుండా వెంటనే అత్యవసర వైద్య చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలక్ పేట్ యశోద హాస్పిటల్ సిబ్బంది.

ఎన్ఎస్ పి స్కాలర్‌షిప్ గడువు పొడిగించాలి

అన్ని పాఠశాలల్లో ఎన్ ఎస్ పి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి

ఆలేరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)

నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (ఎన్ఎస్ పి) ద్వారా విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు గడువును పొడిగించాలని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఎన్ ఎస్ పి సంస్థాగత రిజిస్ట్రేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ పటేల్ వంశీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని కొన్ని విద్యాసంస్థల్లో ఎన్ ఎస్ పి రిజిస్ట్రేషన్, ఇన్‌స్టిట్యూషన్ వెరిఫికేషన్, నోడల్ అధికారుల ఆమోదం వంటి ప్రక్రియలు పెండింగ్‌లో ఉండటంతో అర్హులైన విద్యార్థులు స్కాలర్‌షిప్ దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

నీటిని పొదుపుగా వాడాలి

- ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్

ఆలేరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)

ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలని ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా ఈ కార్యక్రమనికి హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఏల్లు నీవో కారణంగా నీటి ఎద్దడి ఏర్పడిందని పేర్కొన్నారు. గ్రామంలో ముఖ్యంగా మహిళలు వేస్ట్ చేసిన నీళ్లు ఇంకుడు గుంతలోకి పంపించాలని అందుకు ప్రతి ఒక్క ఇంటికి ఇంకుడు గుంత అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అరుణ కుమారి, వ్యవసాయ మండల అధికారి శ్రీనివాస్ , వెటర్నరీ డాక్టర్ యాకూబ్,ఆర్డబ్ల్యూఈ సుప్రియ, పంచాయతీ రాజ్ నవ్య, ఉప సర్పంచ్ మౌనిక సురేష్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ , వార్డు సభ్యులు రాజు, అంగన్వాడి టీచర్ యాదిలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, ఏఎంసీ చైర్మన్ కౌసల్య, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్నినో పైన నిర్వహించిన వార్డు సభలో ప్రజలకు అవగాహన కల్పించిన కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

భువనగిరి,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి)

భువనగిరి మున్సిపాలిటీ,22వ వార్డులోని కమ్యూనిటీ హాలులో స్థానిక కౌన్సిలర్ అధ్యక్షతన వార్డు సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రజలకు ఎల్నినో పై అవగాహన కల్పించి మాట్లాడుతూ ఎవరు కూడా ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో వార్డులో 4 మోటార్లు వేయించామని, 2,నూతన వాటర్ ట్యాన్కులు నిర్మించామని కానీ నీటిని పొదుపుగా వాడుకుంటే సరిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్ రంజిత్,వార్డు ఆఫీసర్ దోసపాటి శ్రీనివాస్,జవాన్ శ్రీధర్,బాసాని నర్సమ్మ,లక్ష్మి, అనురాధ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశానుసారం పని చేయాలి

సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి, రూరల్ అక్టోబర్ 30(ప్రజాజ్యోతి)

భువనగిరి మండలం బి ఎన్ తిమ్మాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకలి రాజు గౌడ్ భువనగిరి మాజీ,సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి ని గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ని,మర్యాదపూర్వకంగా కలిసి తన ఎన్నికకు సహకరించిన సందర్భంగా వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎడ్ల సత్తి రెడ్డి సర్పంచ్ నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల రాజు గౌడ్ ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షునికి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం కోసం కృషి చేస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, మరొకసారి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం అందరం కలిసి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

రామన్నపేట మండలంలో ఎల్-నినో కరువు నివారణకు గ్రామసభలు జల సంరక్షణపై అవగాహన

రామన్నపేట, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)

ఎల్-నినో ప్రభావం వలన ఏర్పడబోయే కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామన్నపేట మండలంలో గ్రామసభలు నిర్వహించారు.మండలంలోని కక్కిరేణి, ఎన్నారం మరియు కుంకుడుపాముల గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి, రాబోయే రోజుల్లో నీటి కొరత రాకుండా వి బి - జి ఆర్ఏఎం జి పథకం ద్వారా చేయవలసిన జల సంరక్షణ పనులను అందరికీ వివరించడం జరిగింది.ఈ గ్రామసభలకు ఎంపీడీఓ ఆవుల రాములు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ లు, కక్కిరేణి సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్, ఎన్నారం సర్పంచ్ జనని, కుంకుడుపాముల సర్పంచ్ సత్తయ్య గ్రామసభలలో పాల్గొన్నారు.

టపాసుల విక్రయదారులు అనుమతి తీసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి

హాలియా,అక్టోబర్ 30(ప్రజా జ్యోతి)

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని హాలియా పురపాలక సంఘ పరిధిలో టపాసుల (క్రాకర్స్) దుకాణాలను ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి సూచించారు.హాలియా పట్టణ పరిధిలో టపాసుల దుకాణాలను ఆదిత్య కేర్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు ముందుగా పురపాలక సంఘ కార్యాలయంలో సంప్రదించి,నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తో పాటు అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయరాదని కమిషనర్ హెచ్చరించారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించకుండా వ్యాపారులు సహకరించాలని కోరారు.

పరిశ్రమల అవసరాలే ప్రామాణికంగా యువతకు నైపుణ్య శిక్షణ

ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లాలోని పరిశ్రమల అవసరాలను గుర్తించి,వాటికి అనుగుణంగా నిరుద్యోగ యువతకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి,పరిశ్రమలకు అవసరమైన శిక్షణతో వారిని ఉద్యోగాలకు సన్నద్ధం చేయాలని సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను సర్వే ద్వారా గుర్తించి,వాటికి అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కోర్సులను రూపొందించాలని సూచించారు.ఎన్ఐఈఎల్ఐటీ, ఆర్సెట్టి, సీఐటీడీ, టాస్క్ తదితర సంస్థల సమన్వయంతో యువతకు శిక్షణతో పాటు ధ్రువీకరణ పత్రాలు అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.స్థానిక పరిశ్రమలకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేలా సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు.టాస్క్ సమన్వయంతో జిల్లాలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే యువతకు విస్తృత స్థాయిలో నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీఆర్వో డి. ప్రేమ్ రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఎం.ఎ. భారతి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సత్యనారాయణ రెడ్డి, ఎన్ఐఈఎల్ఐటీ ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ్, ఎన్ఎస్‌డీసీ ప్రతినిధి ప్రతాప్



చారి, ఎస్‌బీఐ ప్రతినిధి వాల్యా నాయక్, సూర్యాపేట పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ లెక్చరర్ వజ్రయ్య, హుజూర్‌నగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎన్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తేట్టేకుంట రేషన్ డీలర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

మిర్యాలగూడ, అక్టోబర్ 30,(ప్రజాజ్యోతి):

దామరచర్ల మండలం తెట్టెకుంట రేషన్ డీలర్ ను తొలగించాలంటూ గిరిజన సంఘం నాయకుడు ధీరావత్ శ్రీను నాయక్ గురువారం మిర్యాలగూడ కు వచ్చిన జిల్లా కలెక్టర్ బి చంద్ర శేఖర్ కి పిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా కలెక్టర్ తో శ్రీను నాయక్ మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ సన్నబియ్యాన్ని పేదలకు ఇవ్వకుండా ప్రజలకు అందుబాటు డీలర్ ఉండటం లేదన్నారు.అందుబాటులో ఉండే నూతన డీలర్ను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా రేషన్ బియ్యం తీసుకోవడానికి వచ్చిన మహిళలకు, వయసులో ఉన్న పెద్ద వారికి కూడా గౌరవించకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడు తున్నాడని,మీరు నాకు ఓటేశారా మీకు ఎందుకు నేను బియ్యం ఇవ్వాలి అని అందర్నీ బెదిరిస్తాడని ఆరోపించాడు.భార్య డీలర్ అయితే భర్త పెత్తనం చెలాయిస్తాడని, ఎప్పుడు సరిగా బియ్యం ఇయ్యదని, మైనర్ అయిన తన కొడుకు తోటి రెండు రోజులు మూడు రోజులు బియ్యం అని చెప్తాడని,ఆ తర్వాత బియ్యం అయిపోయినాయి మళ్ళీ వస్తే ఇస్తా లేకుంటే లేదని అంటాడని ఆరోపించారు.ఇలాంటి వారిపై కఠిన చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తో చెప్పడం జరిగింది. కలెక్టర్ వెంటనే ఆర్డీవో తో మాట్లాడి వాస్తాలు నిజమైతే సదరు డీలర్ ను తొలగించాలని ఆర్డీవోకి ఆదేశాలు ఇచ్చారని శ్రీను నాయక్ తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ 6 ఆఖరి గడువు

అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్ అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):

శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు నవంబర్ 6వ తేదీతో గడువు ముగియనుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రానున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు.

2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసి ఉండాలి

2026 నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా పరిగణిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 31 నాటికి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఇందుకోసం నిర్ణీత ఫారం-18లో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

పట్టభద్రులు తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ హ్రజుం:// ఎవశీవత్రీఖఅస్తుఖు. అఐఓ.అఐ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆఫ్‌లైన్‌లో ఫారం-18తో పాటు విద్యార్హత ధ్రువపత్రాలను జతచేసి సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా నియమిత అధికారి కార్యాలయాల్లో సమర్పించవచ్చన్నారు. పోస్టు ద్వారా కూడా దరఖాస్తులు పంపేందుకు అవకాశం ఉందని వివరించారు. ఏ విధానంలో దరఖాస్తు చేసినా అవసరమైన విద్యార్హత ధ్రువపత్రాలు, ఇతర పత్రాలు తప్పనిసరిగా జతచేయాలని స్పష్టం చేశారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు కావాలి

జిల్లాలో అర్హత కలిగిన పట్టభద్రులెవరూ ఓటరు నమోదుకు దూరం కావద్దని కలెక్టర్ కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, పట్టభద్రుల సంఘాలు, విద్యాసంస్థలు, ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులు ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అందిన దరఖాస్తుల్లోని విద్యార్హత ధ్రువపత్రాలను అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హమైన దరఖాస్తులను పరిష్కరిస్తారని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి ధ్రువీకరణ, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఓటరు నమోదు ప్రక్రియపై సందేహాలు

లేదా ఫిర్యాదులు ఉంటే సంబంధిత ఎన్నికల నమోదు అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో

రైల్వే ఓవర్ బ్రిడ్జ్

- (ఆర్ ఓ బి) మంజూరు చేయాలని కేంద్ర రైల్వే మంత్రికి ఎంపీ చామల విజ్ఞప్తి

భువనగిరి,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి)

భువనగిరి పార్లమెంట్ సభ్యులు, చామల కిరణ్ కుమార్ రెడ్డికేంద్ర,రైల్వే శాఖా మంత్రులుఅశ్విని వైష్ణవ్,కి లేఖ ద్వారా ఒక ముఖ్య మైన విజ్ఞప్తి చేశారు. నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ నుండి మునుగోడు మండల కేంద్రానికి ఓవెళ్లే రోడ్డు మార్గంలో (బీబీనగర్ - నాదికుడ/నల్గొండ రైల్వే లైన్) చిట్యాల మున్సిపాలిటీ వద్ద ఉన్న గేట్ నెం. 26 (లోకల్ 49/15-16) వద్ద తీవ్రమైన ట్రాఫిక్ సమస్య నెలకొంది.నకేరికల్ నియోజ కవర్గంలోని చిట్యాల మున్సిపాలిటీ ట్రాఫిక్ మునుగోడు నియోజకవర్గ గ్రామాలకు వెళ్లాలంటే ఈ లెవెల్ క్రాసింగ్ గేటును దాటవలసి ఉంటుంది.ప్రతి రైలు రాకపోకల సమ యంలో,ఈ రైల్వే గేట్ సుమారు 15 నిమిషాల పాటు మూసివేయ బడుతోంది.అంతేకాకుండా హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ట్రాఫిక్ కూడా ఈ గేట్ వద్దే కలుస్తుండటం గమనార్హం.రైల్వే మార్గం విద్యుద్దీకరణ (ఎలక్ట్రిఫికేషన్) పూర్తి కావడం వల్ల రైళ్ల రాకపోకల ఫ్రీక్వెన్సీ మరింత పెరిగింది. దీనివల్ల వాహనదారులు మరియు పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు.తెలంగాణ శాసన మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి 25.10.2026 నాటి లేఖను రిఫరెన్స్‌గా తీసుకుంటూ,ప్రయాణికుల మరియు ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని చిట్యాల - మునుగోడు రోడ్డులోని ఎల్.సి.గేట్ నెం.26 వద్ద వెంటనే ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఓ బి) మంజూరు చేయాలని ఎంపీ కోరారు.ఈ సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని,కేంద్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అత్యున్నత ప్రాధాన్యత ప్రాతిపదికన ఆర్ ఓ బి మంజూరు చేయాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి

అభ్యర్థించారు.

ఢిల్లీ చుట్టూ రేవంత్ ప్రదక్షిణలు.. తెలంగాణకు ఒరిగిందేమిటి?

- కేసీఆర్‌ను బద్నాం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ పనిగా మారింది
- సొంత ఎమ్మెల్యేలే తిరుగుబాటు చేసే దుస్థితిలో కాంగ్రెస్
- ప్రజా సమస్యలను గాలికొదిలిన రేవంత్ సర్కార్
- ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటు తుంగతుర్తిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ప్రజలకు మేలు చేయడం పక్కనపెట్టి రాజకీయ కక్ష సాధింపులకే పరిమితమైందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. త్వరలో జరగనున్న ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ కార్యాలయంలో అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన 6 మండలాలకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జి వై వెంకటేశ్వరరావు తో కలిసి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేస్తూ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులే గ్రామాల్లో ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కొంటూ, తిరుగుబాటు చేసే పరిస్థితులు ఏర్పడ్డాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలకు ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ప్రజా సమస్యలను పరిష్కరించకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని విమర్శించడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడం, రాజకీయంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం పైనే దృష్టి సారిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి 89 సార్లు ఢిల్లీకి వెళ్లినా రాష్ట్రానికి సాధించిన ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే ఢిల్లీ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.

కేసీఆర్ పాలనతోనే

తెలంగాణకు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి

తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లపాటు ముందస్తు ప్రణాళికలతో అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని గాదరి కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఎలినోనో ,తుపాను వంటి ప్రకృతి విపత్తులపై కూడా ప్రభుత్వానికి సరైన అవగాహన, ముందస్తు చర్యలు లేవని విమర్శించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటు తుంగతుర్తిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

త్వరలో జరగనున్న ఉమ్మడి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం, రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్ రావు, పలు మండలాల అధ్యక్షులు, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, ఎస్ ఏ రజాక్, గుండగాని రాములు గౌడ్, పులుసు యాదగిరి గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, దొంగరి శ్రీను,తునికి సాయిలు,పలు గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవి పందుల వేటలో విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి

పాలకవీడు, అక్టోబర్ 30:(ప్రజా జ్యోతి):

అక్టోబర్ 29,2026 గురువారం రోజున సాయంత్రం అందాజ 6 గంటల సమయము లో పాలకీడు మండలం కల్మెట్ తండా గ్రామానికి చెందిన బాణావతు శ్రీను తండ్రి రాములు, వయస్సు: 39 సం!! అదే గ్రామానికి చెందిన రూపావత్ శంకర్, కొత్త తండా గ్రామానికి చెందిన రూపావత్ భాస్కర్, దేపావత్ బాలకృష్ణ లతో కలిసి మహంకాళిగూడెం గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో అడవి పందులను వేటాడుటకు 11 కెవి లైన్ కి విద్యుత్ వైరు తగిలిస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ ఘాతానికి గురయ్యి అక్కడికక్కడే మృతి చెందినాడని.మృతుడికి భార్య ఒక కొడుకు, కూతురు లు ఉన్నారని, మృతుని కొడుకు ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి విచారణ చేస్తామని ఎస్ ఐ కోటేష్ తెలిపారు.

మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యంఅభివృద్ధి,సంక్షేమ పథకాల అమలే లక్ష్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి):

సూర్యాపేట పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.పట్టణంలోని అన్ని వార్డుల్లో పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడుతూ,ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని నాలుగో వార్డు నిత్య తండాలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో నాలుగో వార్డుకు 21 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.అదేవిధంగా వార్డులో బోరు బావి,పైప్‌లైన్ నిర్మాణ పనులకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.అధికార,ప్రతిపక్ష కౌన్సిలర్లు అనే తేడా లేకుండా అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేశారు.సూర్యాపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కౌన్సిలర్ బుక్యా జ్యోతి లింగ నాయక్, ఏఈ తిరుమలయ్య, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రముఖులు వాజిద్ మియా, సలీం ఆఫ్ ఖాన్, శ్రీనివాసరెడ్డి, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జానారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదు..

తీన్మార్ మల్లన్న బేషరతుగా క్షమాపణ చెప్పాలి..

24 గంటల్లో క్షమాపణ చెప్పకుంటే పాదయాత్రలో నిరసనలు తప్పవు..

నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

నల్గొండ అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ సీఎల్పీ నాయకుడు కుందూరు జానారెడ్డిపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత తెలిపారు. ఐదు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన జానారెడ్డి హింసకు తావులేని రాజకీయాలు నడిపిన అజాతశత్రువని, నక్సలైట్ల లొంగుబాటు, పునరావాసం కోసం కృషి చేసిన మానవతావాది అని కొనియాడారు.నల్లగొండ జిల్లా అభివృద్ధికి, సాగు, తాగునీటి ప్రాజెక్టుల సాధనకు జానారెడ్డి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. దళిత, బహుజన, గిరిజన వర్గాలకు రాజకీయంగా ప్రోత్సాహం అందించిన నాయకుడని, తనలాంటి బీసీ బిడ్డకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని గుర్తుచేశారు. జానారెడ్డి వ్యక్తిత్వం, రాజకీయ సేవలను గుర్తించకుండా ఆయనపై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు.బీసీల రాజకీయ ఐక్యత కోసం కృషి చేయాల్సింది పోయి, సీనియర్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. తీన్మార్ మల్లన్న తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, జానారెడ్డికి, జిల్లా ప్రజలకు 24 గంటల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయన చేపట్టిన పాదయాత్రలో కాంగ్రెస్ కార్యకర్తలు, జానారెడ్డి అభిమానుల నుంచి నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు జిల్లాపల్లి పరమేష్, శాలిగౌరారం మండల అధ్యక్షుడు చింత ధనుంజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ముంతాజ్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్, వేముల గోపీనాథ్, మట్టపల్లి నాగరాజు, జమ్మూ అశోక్, ఆకటి సైదులు, ఎండీ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం – గ్రామ సర్పంచ్ సతీష్ రెడ్డి

ఆలేరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపూరి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పశుల సతీష్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ లు వట్టిపల్లి శ్రీనివాస్, మోహన్ రెడ్డి ,వెంకటేష్, సీఈఓ వెంకటరెడ్డి, రైతులు లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

చలో కొత్తగూడెం అక్టోబర్ 31 న 17వ ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

ప్రజా ఫ్రంట్ వలిగొండ మండల అధ్యక్షుడు పిలుపు

వలిగొండ అక్టోబర్30 (ప్రజాజ్యోతి న్యూస్:

తెలంగాణ ప్రజా ఫ్రంట్ 17వ ఆవిర్భావ సభనుపురస్కరించుకొని కొత్తగూడెంలో నిర్వహించనున్న సభకు వలిగొండ మండలంలోని ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మేధావులు మహిళలు ఉద్యమకారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రజా ఫ్రంట్ వలిగొండ మండల అధ్యక్షుడు రాపోలు పవన్ కుమార్ పిలుపునిచ్చారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం ప్రజా ఫ్రంట్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సంస్థ 17వ ఆవిర్భావ సభను విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సభలో ప్రజా సమస్యలు, సామాజిక అసమానతలు,ప్రజలహక్కులు, భవిష్యత్ కార్యాచరణ వంటిఅంశాలపైచర్చించనున్నట్లు తెలిపారు. వలిగొండ మండలంనుంచినాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పత్రికా ప్రకటనలో కోరారు.

- కిరాణా దుకాణాల్లో ఒంటరిగా ఉన్న మహిళలే లక్ష్యం..
రూ.4 లక్షల విలువైన బంగారం గుర్తింపు
- నేరాల నియంత్రణకు జిల్లా బహిష్కరణ,పీడీ యాక్ట్ అమలుపై పరిశీలన - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి)

:కిరాణా దుకాణాల్లో మహిళలు ఒంటరిగా ఉన్న సమయాన్ని అదునుగా చేసుకొని చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు.సూర్యాపేట,కోదాడ పట్టణాల్లో జరిగిన రెండు చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించి నిందితులను పట్టుకున్నారు.వారి వద్ద నుంచి సుమారు రూ.4 లక్షల విలువైన బంగారు ఆభరణాలను గుర్తించారు.ఈ మేరకు శుక్రవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కె. నరసింహా కేసు వివరాలను వెల్లడించారు.

కిరాణా షాపులే లక్ష్యంగా చోరీలు

ఖమ్మం జిల్లాకు చెందిన షేక్ ఖాసీం అలియాస్ షన్ను (23), తుమ్మాటి భరత్ కుమార్ అలియాస్ భరత్ (24) ఈ చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. ఈ నెల 26న సాయంత్రం 6.45 గంటల సమయంలో సూర్యాపేట పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఓ కిరాణా దుకాణంలో మహిళ ఒంటరిగా ఉండటాన్ని గమనించిన నిందితులు సిగరెట్, వాటర్ బాటిల్,సెంటర్ ఫ్రెష్ కావాలని అడిగారు.ఆమె వాటిని ఇచ్చే పనిలో నిమగ్నమైన సమయంలో మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు.అదేవిధంగా ఈ నెల 11న కోదాడ పట్టణంలోని ఓ కిరాణా దుకాణంలో మహిళ మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు పుస్తెలతాడును ఇదే తరహాలో అపహరించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ ఘటనలపై సూర్యాపేట రెండో పట్టణ,కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.రెండు ఘటనలకు సంబంధించి పోలీసులు ఆయా ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించారు.అక్టోబర్ 29న పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య ఆదేశాల మేరకు ఎస్ఐ కె.గోపికృష్ణ సిబ్బందితో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా,ఖమ్మం వైపు నుంచి వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి అనుమానాస్పదంగా వ్యవహరించారు.దీంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా రెండు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు అంగీకరించారు.నిందితులు అపహరించిన బంగారు ఆభరణాలను ఖమ్మం పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టినట్లు పోలీసులు గుర్తించారు.వాటి విలువ సుమారు రూ.4 లక్షలుగా ఉంటుందని ఎస్పీ వెల్లడించారు.నిందితులపై గతంలోనూ గంజాయి,దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు.

నేరస్తులపై కఠిన చర్యలు

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ అలవాటుగా నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు.ఇలాంటి వారిపై రౌడీషీట్లు, అనుమానిత నేరస్తుల జాబితాలు తెరవడంతో పాటు అవసరమైతే జిల్లా బహిష్కరణ,పీడీ యాక్ట్ అమలుకు చర్యలు పరిశీలిస్తామని స్పష్టం చేశారు.నేరాలకు పాల్పడే వారిని కట్టడి చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.మహిళలు, ముఖ్యంగా దుకాణాలు నిర్వహించే వారు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దుకాణాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించాలని కోరారు.జిల్లాలో విస్తృతంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నేరాల ఛేదనకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.రెండు చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ గోపికృష్ణ, రామనరసయ్య, శ్రీరాములు, కొండ రమేష్, నవీన్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్,సీఐ వెంకటయ్య,ఎస్ఐలు సందీప్,కనకరత్నం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎల్పీ నేత కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి :సింగం రామలింగయ్య

నిడమనూరు,అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):

సీఎల్పీ నేత కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ మండల సర్పంచ్ ల ఫోరం ప్రధాన కార్యదర్శి సింగం రామలింగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నిడమనూరు మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం లో భాగంగా తీర్మానం మల్లన్న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు .ఈ సందర్భంగా తీర్మార్ మల్లన్న పై నాగార్జునసాగర్ నియోజకవర్గ మండల సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి సింగం రామలింగయ్య మండిపడుతు తీన్మార్ మల్లన్న కు ఖబర్దార్ చెబుతు జానారెడ్డి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు మానుకొవాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి సింగం రామలింగయ్య డిమాండ్ చేశారు . అదేవిధంగా నాగార్జున నియోజకవర్గంలో ఎక్కడి నుంచైనా తీన్మార్ మల్లన్న దమ్మున్న వాడివైతే సర్పంచిగా ,ఎంపిటిసిగా జడ్పిటిసిగా ,నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి గెలిచిన తర్వాత మాట్లాడుతాం నువ్వు మరణించేవరకు ఎమ్మెల్యే గెలవాలిచి చూపించారని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓన్లీ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఎవరి ప్రోత్సాహంతో ఎమ్మెల్సీ గా నువ్వు గెలిచి... ఇప్పుడు నీవు ఎవరి ప్రోత్సాహంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి నేడు అదే నియోజకవర్గంలో ప్రచారంలో మాజీ సిఎల్పీ నేత కుందూరు జాన్ రెడ్డి , ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డి వారి సాయంతో గెలిచి నేడు వారి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు.తీన్మార్ మల్లన్న ఖబర్దార్ ఇప్పుడు నీవు ఎమ్మెల్సీ గా గెలిచి చూపించు అని నాగార్జునసాగర్ నియోజకవర్గ మండల సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి సింగం రామలింగయ్య డిమాండ్ చేశారు.

పెద్దగట్టు జాతర నిర్వహణలో యాదవులకు పూర్తి హక్కులు కల్పించాలి

లింగమంతుల స్వామి జాతరకు

రాష్ట్ర పండుగ హోదా ఇవ్వాలి.

రూ 100 కోట్ల నిధులు కేటాయించాలి.

నాగారం అక్టోబర్ 30 ప్రజా జ్యోతి.

యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు రాష్ట్ర పండుగ హోదా కల్పించి,అభివృద్ధికి రూ.100 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని యాదవ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర గౌరవ సలహాదారు కన్నెబోయిన అంజయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దగట్టు జాతర నిర్వహణలో యాదవులకు పూర్తి హక్కులు, నిర్ణయాధికారాలు కల్పించాలని అన్నారు. యాదవుల ఆచార సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ జాతర నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు.భక్తుల సౌకర్యార్థం శాశ్వత మౌలిక వసతులు కల్పించాలని, జాతర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదవుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఆరోపణలపై ఉపాధ్యాయుల ఐక్య గళం

తాటికొండ బ్రహ్మచారి, తుల శ్రీనివాస్‌కు సంపూర్ణ మద్దతు

సన్మాన కార్యక్రమం సమిష్టి నిర్ణయం.. వ్యక్తిగత బాధ్యత కాదు

వాస్తవాలు నిర్ధారించకుండా వార్తలు ప్రచురించడంపై ప్రధానోపాధ్యాయుల అభ్యంతరం

దేవరకొండ, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) :

నేరడుగొమ్ము మండల విద్యాశాఖలో మండల విద్యాధికారి తాటికొండ బ్రహ్మచారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తుల శ్రీనివాస్‌పై ఇటీవల వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మండల ఉపాధ్యాయులు ఐక్యంగా స్పందించారు. ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ వారిద్దరికీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో పాటు, అన్ని ఉపాధ్యాయ సంఘాలు సైతం మద్దతు ప్రకటించడం ఉపాధ్యాయ వర్గాల ఐక్యతను చాటిచెప్పింది.

సన్మాన కార్యక్రమం సమిష్టి నిర్ణయం

మండల విద్యాధికారి తాటికొండ బ్రహ్మచారి పదవీ విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించాలనే నిర్ణయం మండలంలోని ప్రధానోపాధ్యాయులందరి సమిష్టి అభిప్రాయం మేరకే తీసుకున్నట్లు ఐక్య ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యతను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తుల శ్రీనివాస్‌కు వ్యక్తిగతంగా ఆపాదించడం సరికాదన్నారు. ఎవరినీ బలవంతంగా నగదు ఇవ్వాలని కోరలేదని, ప్రధానోపాధ్యాయులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదని పేర్కొన్నారు. సమిష్టిగా తీసుకున్న నిర్ణయాన్ని వక్రీకరించి వ్యక్తులపై ఆరోపణలు చేయడాన్ని ఖండించారు.

35 ఏళ్ల విద్యాసేవకు సముచిత గౌరవం

తాటికొండ బ్రహ్మచారి సుమారు 35 ఏళ్లపాటు ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, విద్యాధికారిగా విద్యారంగానికి విశేష సేవలందించారని తెలిపారు. ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన అనుభవజ్ఞుడైన విద్యావేత్త పదవీ విరమణ సందర్భంగా సన్మానించడం ఉపాధ్యాయులుగా తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలం విద్యారంగానికి సేవలందించిన వారి అనుభవాన్ని, కృషిని గౌరవించడం మంచి సంప్రదాయమని పేర్కొన్నారు. ఇలాంటి గౌరవప్రదమైన కార్యక్రమాలను రాజకీయాలకు, వ్యక్తిగత వివాదాలకు ముడిపెట్టడం సమంజసం కాదని స్పష్టం చేశారు.

వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు ఎలా ప్రచురిస్తారు

సంబంధిత అధికారుల వివరణ తీసుకోకుండా, వాస్తవాలను పూర్తిస్థాయిలో నిర్ధారించుకోకుండానే వార్తలు ప్రచురించడంపై ప్రధానోపాధ్యాయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంబంధిత సమావేశం నిర్వహణకు ముందే జరిగినట్లుగా వార్తలు ప్రచురించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తామని, అయితే వార్తల ప్రచురణలో వాస్తవ నిర్ధారణ, నిష్పాక్షికతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ప్రచురితమైన వార్తలను పునఃపరిశీలించి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని సంబంధిత పత్రికా యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఆరోపణల కారణంగా తుల శ్రీనివాస్ మానసిక క్షోభకు గురయ్యారని, వ్యక్తుల గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా వ్యవహరించడం తగదని పేర్కొన్నారు.

అన్ని ఉపాధ్యాయ సంఘాల సంపూర్ణ మద్దతు

మరోవైపు తాటికొండ బ్రహ్మచారి, తుల శ్రీనివాస్‌పై వచ్చిన ఆరోపణలను మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు సైతం తీవ్రంగా ఖండిస్తూ వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఉపాధ్యాయుల గౌరవం, ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, వాస్తవాలు నిర్ధారించకుండా నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని స్పష్టం చేశాయి.మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం, అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ప్రకటించడం ద్వారా సహోద్యోగుల గౌరవం విషయంలో ఉపాధ్యాయుల ఐక్యతను చాటిచెప్పారు. వివాదాలను పెంచడం తమ ఉద్దేశం కాదని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు విద్యారంగానికి సేవలందించిన వారి గౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఐక్య ప్రకటనలో స్పష్టం చేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి

- ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆలేటి అనిల్

ఆలేరు, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియపై అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆలేటి అనిల్ కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అర్హత కలిగిన వారు ఎవరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోకుండా మిగిలిపోవద్దని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని తెలియజేసేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవడం బాధ్యతగా భావించాలని అన్నారు. ముఖ్యంగా డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని కోరారు. 2023 నవంబర్ నాటికి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పొందిన వారు ఫారం-18 ద్వారా పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు సమయంలో అవసరమైన విద్యార్హత ధ్రువపత్రాలు, ఇతర సంబంధిత పత్రాలను సమర్పించాలని సూచించారు. ఓటరు నమోదుకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని చెప్పారు.గ్రామాలు, పట్టణాల్లోని పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ఆవశ్యకతను వివరించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్మిక సంఘాల నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రజాప్రతినిధులు, నాయకులు చొరవ తీసుకోవాలని అన్నారు.పట్టభద్రుల ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములై తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి పోటీలకు చింతలపాలెం విద్యార్థి

చింతలపాలెం, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) :

సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్ - 14 ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో చింతలపాలెం మండలానికి చెందిన నందిరెడ్డి అనీష్ రెడ్డి ప్రతిభ చాటాడు. కోదాడలోని ఎస్ఆర్ఎం సంకల్ప్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అనీష్ రెడ్డి షాట్‌పుట్ విభాగంలో 10.05 మీటర్ల దూరం విసిరి జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. దీంతో నవంబర్ లో హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రదర్శన కనబరిచి చింతలపాలెం మండలానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అనీష్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

మంచినీటి బావిని వాడుకలోకి తీసుకురావాలి

- బిజెపి పట్టణ జనరల్ సెక్రెటరీ సుంకరి సృజన్ కుమార్, జిల్లా సెక్రెటరీ కమిటీకరి కృష్ణ

ఆలేరు అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీటి బావిని వాడుకలోకి తీసుకురావాలని బిజెపి పట్టణ జనరల్ సెక్రెటరీ సుజన్ కుమార్ జిల్లా కార్యదర్శి కృష్ణ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో బిజెపి పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆలేరు గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీటి భావిని సందర్శించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి పాలకవర్గం పట్టించు కోకపోవడంతో ఆ బావి మొత్తం చెత్త చెదారంతో అలాగే మట్టితో నింపి వేశారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎలనీనో ప్రభావంతో ప్రజలకు నీరు దొరకని పరిస్థితి ఏర్పడింది కాబట్టి పాలకవర్గం వెంటనే చర్యలు తీసుకొని దానిని వాడుకలోకి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ దశరథ జిల్లా కౌన్సిలర్ నరేందర్ జిల్లా మోర్చా మీడియా కన్వీనర్ శంకర్ జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు మక్బుద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత చాటేందుకు ఐక్యత పరుగు

- రేపు జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో 'రన్ ఫర్ యూనిటీ'- విద్యార్థులు,యువత,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి - జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):

జాతీయ సమైక్యత,సమగ్రత,సోదరభావాన్ని చాటుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లావ్యాప్తంగా 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో ఈ ఐక్యత పరుగును నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం 6 గంటలకు ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల చౌరస్తా నుంచి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా మినీ ట్యాంక్ బండ్ వరకు ఐక్యత పరుగు కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ సంబంధిత పోలీసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ, జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థులు,యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ సమైక్యతా స్ఫూర్తిని చాటాలని ఎస్పీ కోరారు.ఐక్యత పరుగును విజయవంతం చేయాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

వేసవి తాగునీటి సరఫరాకు రూ.85 లక్షలు

- కొత్త బోర్లు, పైపులైన్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ఏర్పాట్లు

- రూ.2.28 కోట్ల పనులకు చౌటుప్పల్ కౌన్సిల్ ఆమోదం

- ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూస్తాం - మున్సిపల్ చైర్‌పర్సన్ పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి)

ఎల్‌నినో ప్రభావం వల్ల ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా సమగ్ర కార్యాచరణ చేపడుతున్నామని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్‌గౌడ్ తెలిపారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు రూ.85 లక్షలు కేటాయించామని, మౌలిక వసతుల కల్పనతో కలిపి మొత్తం రూ.2.28 కోట్ల అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచనల మేరకు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రూ.85 లక్షలతో కార్యాచరణ సిద్ధం చేసినట్లు చైర్‌పర్సన్ వివరించారు. అవసరమైన వార్డుల్లో కొత్త బోర్లు తవ్వించడం, నూతన పైపులైన్లు వేయడం, మోటార్లు ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడతామన్నారు. క్షేత్రస్థాయిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా ప్రైవేటు బోర్లను లీజుకు తీసుకోవడంతో పాటు, కాలనీలకు ట్యాంకర్ల ద్వారా క్రమం తప్పకుండా నీటిని అందించేందుకు ఈ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు.పట్టణ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణం, ఊర చెరువు పూడికతీత పనుల కోసం రూ.1.06 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు చైర్‌పర్సన్ వెల్లడించారు. అలాగే మున్సిపల్ కార్యాలయ నిర్వహణ, ఇతర అత్యవసర అవసరాలకు రూ.28.27 లక్షలు కేటాయించామని తెలిపారు. మంజూరైన పనులను నాణ్యతా ప్రమాణాలతో, గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ గోషిక వినయ్‌కుమార్, కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల పురపాలక అధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో అవకతవకలు!

అనర్హులకు ఇళ్ల కేటాయింపుపై ప్రజల ఆగ్రహం

- గ్రామ పంచాయతీ తీర్మానం ఆధారంగా నిజమైన అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్

అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన

- అక్రమంగా జరిగిన ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలని అధికారులకు వినతి

నాగారం అక్టోబర్ 30ప్రజా జ్యోతి.

నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో దాదాపు 9 సంవత్సరాల క్రితం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు వ్యవహారం స్థానికంగా వివాదాస్పదంగా మారింది.ఇళ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని, అర్హులైన పేదలకు అన్యాయం జరిగి అనర్హులకు ఇళ్లు కేటాయించారనే ఆరోపణలతో అఖిలపక్ష నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన -- అక్రమంగా జరిగిన ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలని అధికారులకు వినతి ఈ నేపథ్యంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వ పథకం అసలైన నిరుపేదలకు అందాల్సి ఉండగా,ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ఒక్కరూ ఇద్దరు వ్యక్తులు కలిసి సందట్లో సడెమియాలాగా గ్రామస్థులకు సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ తీర్మానం లేకుండా రాత్రికి రాత్రే ఎదో ఒక బ్రహ్మ రహస్యంలా అధిక మొత్తంలో స్థిర,చర ఆస్తులు కల వారివి,వారికి నచ్చిన పేర్లు రాసి ఈ రోజు లబ్ధిదారుల డ్రా జరుగుతుందన్న గంట ముందు వారు అనుకున్న వారికి ఫోన్ కాల్స్ చేసి ఎంపీడీఓ ఆఫీస్ వద్ద కు రప్పించుకున్నారు.ఈ విషయం తెలియని గ్రామ ప్రజలు ఎం జరుగుతుందో అని తెలిసే లోగా తతంగం ముగించేసారు.అని పలువురు నాయకులు,గ్రామస్థులు ఆరోపించారు.ఇదిలా ఉండగా గతంలో ఆర్డర్ ఇచ్చిన లిస్ట్ లో ఉన్న లబ్ధిదారులు అట్టి లిస్ట్ మేరకు అందులో నివాసం వుంటున్నారు.ఎట్టి పరిస్థితుల్లోనైనా మేము ఇందులో నుండి బయటకు వెళ్ళము అని అంటున్నారు. గ్రామంలోని నిజమైన నిరుపేదలు,అర్హులైన లబ్ధిదారులను గుర్తించి గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికే జరిగిన ఎంపిక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపి,అవకతవకలు గుర్తింపు చేసి ప్రస్తుత జాబితాను పూర్తిగా రద్దు చేసి, నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేయాలని స్థానిక ఎంపీడీఓ అంజి రెడ్డి,ఎమ్మార్వో దేవేంద్ర ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి గోపికి మరియు అంతకు ముందు హోసింగ్ పీడీ కి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థులు అభీష్టం మేరకు గ్రామ పంచాయతీ తీర్మానంతో కొత్త జాబితా కొరకు ప్రక్రియ నిర్వహిస్తామని అన్నారు.పేదలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యానాల సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండం మల్లేష్,సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి,ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపేట కాషయ్య, లింగా రెడ్డి,దేవరకొండ మల్లయ్య,వెంకన్న,లింగయ్య నాతి ఉప్పలయ్య,వీరయ్య, స్వామి,పల్లెర్ల సోమన్న,మల్లేష్ కిరణ్, నరేష్ సతీష్, ఎల్లయ్య సైదమ్మ రజిత,వెంకటమ్మ,సుజాన భద్రమ్మ,సుమలత,సావిత్రి, శారద, లక్ష్మి నర్సమ్మ తదితర మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

భక్తి పరవశంలో ఎర్రపహాడ్..

నూతనకల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో గౌడ కులస్తులు ఆరాధ్య దైవము శ్రీశ్రీ కంఠమా మహేశ్వర స్వామి సురమాంభ దేవిల కళ్యాణాన్ని పురస్కరించుకొని శుక్రవారం జలబిందెల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులంతా బిందెలను విభూది, పసుపు, కుంకుమలతో అలంకరించి పూలమాలలతో అలంకరించారు.. అనంతరం గంగా జలాన్ని, పంచామృతాలు తీసుకోని మంగళ హారతులతో మహిళలు ముందు నడవగా, పురుషులు జలబిందెలను ఎత్తుకొని ఊరేగింపుగా భాజా భజంత్రీల నడుమ, ఉయ్యాలలు ఊగుతూ, కోలాటాలు, భజనలు చేస్తూ దేవాలయానికి చేరుకుని దేవతా మూర్తులకు జలాభిషేకాలు నిర్వహించారు.. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. జల బిందెలను తీసుకుని వెళుతున్న దృశ్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక భావన ప్రతిబింబించింది.. రాత్రి బోనాలు చెల్లించి, స్వామివారి కల్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ గౌడకుల పెద్దలు, జెట్టి పురోహితులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కులస్తులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సుదీర్ఘ సేవలకు పోలీస్ అధికారులకు ఘన సన్మానం..

- ప్రజా భద్రతకు అంకితమైన సేవలు అభినందనీయం..

- పదవీ విరమణ పొందిన ముగ్గురిని అభినందించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ అక్టోబర్ 30,(ప్రజా జ్యోతి):

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఘనంగా సన్మానించి అభినందించారు. చింతల రమేష్ (ఎస్ఐ), శంకర్ రాజు (ఏఎస్ఐ), వై. రామలింగయ్య (హెడ్ కానిస్టేబుల్) విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, అంకితభావం, సేవలు అభినందనీయమని ఎస్పీ కొనియాడారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం కేవలం వృత్తి మాత్రమే కాదని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో కూడిన బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఓ శివప్రసాద్, ఆర్ఐ సంతోష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సైదులు, ఉపాధ్యక్షుడు సీఐ కరుణాకర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేష్

నూతనకల్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రక్షణ సేన (౧=ూ) మండల అధ్యక్షుడిగా పిట్టల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఇంతటి కీలక బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ సూరారపు కృష్ణవేణి సయ్యద్ ఇస్మాయిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. పార్టీ ప్రతిష్ట కోసం నిరంతరం కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు మహేష్.. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు కాచం సత్యనారాయణకు పితృవియోగం

- భిక్షమయ్య భౌతికకాయానికి మంద కృష్ణ మాదిగ నివాళి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):

నార్కట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కాచం సత్యనారాయణ తండ్రి కాచం భిక్షమయ్య (86) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ గ్రామానికి చేరుకుని భిక్షమయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యనారాయణతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సైదులు తదితరులు పాల్గొన్నారు.

100 శాతం సబ్సిడీతో రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ

- సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి.

- త్వరలో ఏదుల నుంచి డిండి ప్రాజెక్టులోకి నీరు తీసుకొచ్చేందుకు చర్యలు

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) :

రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు 100 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై పలు సూచనలు చేశారు.

100 శాతం సబ్సిడీతో 700 క్వింటాళ్ల విత్తనాలు

రైతులపై పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 700 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 100 శాతం సబ్సిడీతో ఉచితంగా పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సూపర్ ఎల్‌నినో ప్రభావం.. ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

ఈసారి సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశాల నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బాలు నాయక్ సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరమయ్యే వరి సాగుకు బదులుగా వేరుశనగ వంటి తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలను ఎంపిక చేసుకొని, పంట నష్టాలు రాకుండా జాగ్రత్త పడాలని కోరారు.

నియోజకవర్గంలో 90 బోర్లు ఎండిపోయాయి.

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల కారణంగా నియోజకవర్గంలో తాగునీటిని అందించే బోర్లు సైతం ఎండిపోతున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు సుమారు 90 బోర్లు ఎండిపోయాయని, వాటిలో అత్యధికంగా ఉమ్మడి చందంపేట మండల పరిధిలోనే ఉన్నాయని వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో రైతులు నీటి లభ్యతను బట్టి పంటల సాగు చేపట్టాలని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు.

ఏదుల నుంచి డిండి ప్రాజెక్టుకు నీరు తీసుకొచ్చేందుకు చర్యలు.

దేవరకొండ ప్రాంత రైతాంగానికి సాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలో ఏదుల నుంచి డిండి ప్రాజెక్టులోకి నీటిని తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు

చేపడుతోందని పేర్కొన్నారు. ఈ చర్యలతో ప్రాంతంలోని రైతులకు సాగునీటి సమస్యలు తగ్గి వ్యవసాయానికి ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ రైతు భరోసా, ఉచిత విద్యుత్, సబ్సిడీ విత్తనాల పంపిణీ, పంటల కొనుగోలు వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని బాలు నాయక్ పేర్కొన్నారు. ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగులో మార్పులు చేసుకుంటూ, వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, దొండేటి మల్లారెడ్డి, ఏడుపుల గోవింద్ యాదవ్, మేకల రాజేందర్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, వాంకునావత్ పాపా నాయక్, కేతావత్ భరత్, జక్కుల మున్నయ్య యాదవ్, కొప్పుల సురేందర్ రెడ్డి, మండల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పసునూరు మోడల్ స్కూల్లో పోక్సో చట్టంపై అవగాహన

బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై విద్యార్థులకు న్యాయమూర్తి గౌస్ పాషా అవగాహన

మంచి స్పర్శ. చెడు స్పర్శపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

నాగారం, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి.

సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పరిధిలోని పసునూరు తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎం.డి. గౌస్ పాషా హాజరై విద్యార్థులకు బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాలలపై జరిగే లైంగిక వేధింపులు, దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పోక్సో చట్టం ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి విద్యార్థి మంచి స్పర్శ (గుడ్ టచ్), చెడు స్పర్శ (బ్యాడ్ టచ్) మధ్య తేడాను తెలుసుకోవాలని సూచించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలని చెప్పారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని వివరించారు. బాలల భద్రత కేవలం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, సమస్యలు ఎదురైనప్పుడు చట్టపరమైన సహాయం పొందేందుకు వెనుకాడకూడదని సూచించారు. అనంతరం గత సంవత్సరం పదో తరగతి వార్షిక పరీక్షల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని ఆడపు గగనశ్రీని అభినందించి పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఎస్ఐ చిరంజీవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్, పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు, వైస్ ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, లింగరాజు, రవి, సోమసుందర్, కృష్ణ, రాధా, హసీనా, సుమారాణి, నాగరాజు, వీరన్న, అశోక్, పీడీ మహేష్, మహేష్, రమేష్, నరేష్, వెంకన్న, వెంకటరమణ, తిరుమల, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి బోనస్:

- ఎమ్మెల్యే కుంభం

వలిగొండ:

రైతుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వలిగొండ వ్యవసాయ మార్కెట్ యార్డుతో పాటు ఎదుల్లగూడెం, ప్రొద్దటూరు, మాందాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ అందుతుందని తెలిపారు. కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.అనంతరం పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని సందర్శించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ పట్టణ అధ్యక్షుడు పులపాక జానకి రామ్ మాజీ చైర్మన్, భీమ్లా నాయక్, గూడూరు శివశంత్ రెడ్డి,చిట్టెడి జనార్దన్ రెడ్డి ,పాశం సత్తిరెడ్డి ,పల్సం సతీష్ ,గూడూరు శ్రీధర్ రెడ్డి,ఎమ్మె లింగస్వామి, చిలుకూరు సత్తిరెడ్డి ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆలయ గాలి గోపుర నిర్మాణానికి శ్రీకారం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):

పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గాలి గోపుర నిర్మాణ పనులకు శుక్రవారం పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. నిర్మాణ దాత, మాజీ ఇన్‌చార్జి సర్పంచ్ గడ్డం వెంకటేష్--కవిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బల్ల దుర్వాసులు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. అలాగే పద్మశాలి, చేనేత రంగాలకు చెందిన పలువురు ప్రముఖులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే విజ్ఞాన భాండాగారాలు పుస్తకాలు..

- నవచేతన బుక్స్ మొబైల్ వ్యాన్ ద్వారా పుస్తక ప్రదర్శన..

- పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం

- విద్యార్థులు, యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

- డీఎస్పీ కె. శివరాం రెడ్డి

నల్లగొండ అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):

పుస్తకాలు విజ్ఞానాన్ని అందించడమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచనా విధానంలో మార్పునకు దోహదపడతాయని నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి అన్నారు. ప్రజలకు వివిధ రకాల సాహిత్యాన్ని చేరువ చేయాలనే లక్ష్యంతో నవచేతన బుక్స్ మొబైల్ వ్యాన్ ఆధ్వర్యంలో నల్లగొండ గడియారం సెంటర్‌లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన శుక్రవారం సందర్శించారు. పుస్తకాలను పరిశీలించి, ప్రదర్శన నిర్వా హకులను అభినందించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే వివిధ రకాల పుస్తకాలు చదవడం, గ్రంథాలయాలను సందర్శించడం తనకు అలవాటని తెలిపారు. ఉద్యోగ సాధనలో పుస్తక పఠనం ఎంతో దోహదపడిందని గుర్తుచేశారు. నేటి సమాజంలో పుస్తక పఠనం ఎంతో అవసరమని, విద్యార్థులు సెల్‌ఫోన్ల వినియోగానికే పరిమితం కాకుండా పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత జనరల్ నాలెడ్జ్, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలను చదవాలని సూచించారు. ప్రజలకు విజ్ఞానాన్ని, సాహిత్యాన్ని మరింత చేరువ చేస్తున్న నవచేతన బుక్స్ మొబైల్ వ్యాన్ కార్యక్రమం అభినందనీయమన్నారు. గడియారం సెంటర్‌లో వారం రోజులపాటు కొనసాగనున్న ఈ పుస్తక ప్రదర్శనను విద్యార్థులు, యువత, సాహిత్య ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ఎస్. రెడ్డి, ప్రజాపక్షం జిల్లా ప్రతినిధి జిల్లా యాదయ్య, మొబైల్ వ్యాన్ ఇన్‌చార్జి వి. శ్రీనివాసులు, తెల్లమల్ల దశరథ, ఖలీల్, సిబ్బంది ప్రభాకర్, నమ్ముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం..

సమగ్ర విచారణ చేపట్టాలి.

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

- సబ్ కలెక్టర్ కరోలిన్‌కు ఏబీవీపీ నాయకుల వినతి

దేవరకొండ, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి పరిధిలోని పెంచికల్పహాడ్ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారితో పాటు బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థినులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి గల కారణాలను పూర్తిస్థాయిలో వెలికితీయాలని, ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై విచారణ చేపట్టాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తు, భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్‌ను కోరినట్లు ఏబీవీపీ నాయకులు తెలిపారు.

అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

- బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలి.. ఎమ్మెల్సీ ఓటుతో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు సమాధానం చెప్పాలి.

- బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి) :

అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా తమ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని భవిత జూనియర్, డిగ్రీ కళాశాలలో పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ.. ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు ఎంతో విలువైనదని, యువత తమ హక్కులను కాపాడుకోవడంతో పాటు ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలవాలని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతవరకు అమలు చేసిందో

పట్టభద్రులు ఆలోచించాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. మీ ఓటు మీ గొంతుక.. మీ ఓటు మీ భవిష్యత్తుకు బాట అని పేర్కొంటూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకుని తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలని బొడ్డుపల్లి కృష్ణ కోరారు. ఈ

కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లావత్ లక్ష్మణ్, చాట్ల ప్రశాంత్, రాంబాబు, శ్రీరాములు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం!

నడిగూడెం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించాలి

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించాలి

-- బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, అక్టోబర్ 30, ప్రజాజ్యోతి:

వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న నడిగూడెం మండల రైతులు ఈ ఏడాది ప్రకృతి వైపరీత్యాలతో తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని, అటువంటి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నడిగూడెంను తీవ్ర కరువు మండలంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కిసాన్ మహాసభలు వచ్చే నెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న సందర్భంగా మహాసభల ప్రచారంలో భాగంగా మండలంలోని కరివిరాల, కేశవపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని విద్యుత్ సరఫరా, వర్షాభావ పరిస్థితులతో రైతులు సాగు సమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఎంతో ఆశతో సాగు చేసిన మెట్ట పంటలు, వరి పంటలు తుపాను ప్రభావంతో దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం మిగిల్చాయని పేర్కొన్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు పంట చేతికి రాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన పత్తి, వరి పంటలకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని, రైతులకు తక్షణమే పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతాంగ సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, నడిగూడెం మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, ఎస్కే మస్తాన్, కేశగాని భద్రయ్య, పుచ్చ అంజయ్య, వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి, రామిరెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మధ్యాహ్న భోజన విరామంలో ప్లకార్డులతో నిరసనలు.

గుండాల,అక్టోబర్30 (ప్రజాజ్యోతి) :

తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, అనేకసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వం నుంచి ఏమాత్రం ఆశించిన స్పందన రాకపోవడంతో దశలవారీగా నిరసనలు చేపట్టాలని ఎంఎస్ జేఏసీ స్టీరింగ్ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం యాదాద్రి జిల్లా గుండాల మండలం మోడల్ స్కూల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. ఉపాధ్యాయుల 010, కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డులు, 317, అలాగే హేవర్లి బేస్డ్ ఉపాధ్యాయుల గౌరవ వేతనం 35 వేలకు పెంచాలని నిరసనలు తెలిపారు. ఉపాధ్యాయులు పృధ్విరాజ్, బీబీజాన్, అనిత, హేమలత, దశరథ, మహేష్, కవిత,సంతోష, అరుణ, మహేష్,అనిల్,పాహిమున్నీస, కృష్ణ,మౌనిక, హైమావతి తదితరులు ప్ల కార్డులతో నిరసనలు తెలిపారు.

ప్రజారోగ్యానికి ఉచిత ఎక్స్‌రే సేవలు

- 88 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహణ

- సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్

గరిడేపల్లి,అక్టోబరు 30(ప్రజా జ్యోతి):

ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో గరిడేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత ఎక్స్‌రే శిబి రం విజయవంతంగా ముగిసింది డీఎంహెచ్‌ఓ కార్యాలయానికి చెందిన ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ శిబిరంలో మొత్తం 88 మందికి ఎక్స్‌రే పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకపో తుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.ఆర్థిక ఇబ్బందుల తో పేదలు వైద్య పరీక్షలకు దూ రం కాకూడదనే ఉద్దేశంతో ఉచి త వైద్య శిబిరాలు నిర్వహించ డం ఉపయోగకరమన్నారు.ప్రజ లు ఆరోగ్య సమస్యలను నిర్ల క్ష్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాల ని కోరారు.దగ్గు,శ్వాసకోశ,ఛాతీ సంబంధిత సమస్యలు ఉన్నవా రు వైద్యుల సలహా మేరకు పరీక్ష లు చేయించుకోవాలని తెలిపా రు.వ్యాధులను ముందుగానే గుర్తిస్తే తగిన చికిత్స పొందే అవ కాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ,వైద్యాధికారి డాక్టర్ నరేష్,డాక్టర్ నాగరాజు, సాయి,అశోక్,సంతోష్,సీహెచ్‌ఓ భాస్కర్ రాజు,నాగరాజు,పంచా యతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఏఎన్ఎం కవిత,ఆశా కార్యకర్త లు ఉమా,ఉపేంద్ర,అంజమ్మ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో రైల్వే వంతెన మంజూరు చేయాలి

- సీఎం సమక్షంలో కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేసిన

- ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

చిట్యాల అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి);

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో రైల్వే వంతెన మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతిపత్రం అందజేశారు.చిట్యాల నుంచి మునుగోడు వెళ్లే రహదారిలో బీబీనగర్ నాదికుడి రైల్వే లైన్ వద్ద గేటు నంబరు 26 వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొందని లేఖలో పేర్కొన్నారు.ప్రతి రైలు సమయంలో గేటు సుమారు 15 నిమిషాలు మూసివేస్తున్నారని, హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ట్రాఫిక్ కూడా ఇక్కడే కలుస్తోందని తెలిపారు.రైల్వే విద్యుద్దీకరణతో రైళ్ల సంఖ్య పెరిగి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.వంతెన మంజూరు చేసి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

స్వర్ణోత్సవ శోభలో మార్కండేశ్వర ఆలయం.. వైభవంగా ప్రతిష్ఠాపన మహోత్సవం

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):

పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవస్థానం స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు త్రయాహ్నిక యాగయుక్త ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రాతి ధ్వజస్తంభం, నవగ్రహ మండపం, నవగ్రహ విగ్రహాలు, శివ పంచాయతనం, ఆంజనేయ స్వామి గోపురంతో పాటు ఆలయ గోపురాలపై కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు చేపట్టారు.శుక్రవారం ఉదయం 10.05 గంటలకు శుభముహూర్తంలో యంత్ర, విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలు నిర్వహించారు. అనంతరం జీవకళాన్యాసం, నేత్రోన్మీలనం, గోపూజ, హోమాలు, పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం తదితర పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

మోడల్ స్కూల్స్ ని విద్యా శాఖ లో విలీనం చేసి

010 ద్వారా వేతనాలు చెల్లించాలి.

త్రిపురారం అక్టోబర్ 30(ప్రజా జ్యోతి)

గత దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ నేటి నుండి దశల వారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహించుటకు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు నేడు త్రిపురారం మండలంలోని కంపసాగర్ లో గల మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మల్లికంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడల్ స్కూల్ లను ఆంధ్రప్రదేశ్ లో చేసిన విధంగా విద్యాశాఖలో విలీనం చేసి 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, అలాగే ఎంతో కాలంగా(2021 నుండి) పెండింగ్ లో ఉన్న 5 డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్, అవర్లీ బేస్డ్ టీచర్స్, వొకేషనల్ టీచర్స్ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవతామూర్తుల కమాన్, భూమి పూజలకు శంకుస్థాపన

గుండాల, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) :

గుండాల మండలంలో తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు. ఈ సందర్భంగా తురకలషాపురంలోని లింగమంతుల స్వామి ద్వారానికి కమాన్ ఏర్పాటు, పెద్ద పాఠశాల గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ కార్యక్రమాన్ని, కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ అందం సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, నాయకులు కార్యకర్తలు యాదవ , గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం..

ఇండ్లపై తెగిపడ్డ 11 కేవీ లైన్!

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపిన కాలనీవాసులు

పెన్ పహాడ్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి వీచిన భారీ గాలిదుమ్ముకు ఒక పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. కాలనీలోని నివాస గృహాల పైనుంచి వెళ్తున్న 11 కేవీ (హైటెన్షన్) విద్యుత్ వైరు ఒక్కసారిగా తెగి ఒక ఇంటిపై పడింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్నవారితో పాటు, కాలనీ ప్రజలంతా భయాందోళనలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని, లేదంటే పదుల సంఖ్యలో ప్రాణాలు గాల్లో కలిసిపోయే వని కాలనీవాసులు కన్నీటిపర్యంతమయ్యారు. డబ్బులు కడతామన్నా పట్టించుకోరా..?ఈ ప్రమాదకరమైన 11 కేవీ లైన్‌ను నివాస ప్రాంతాల నుండి వేరే చోటికి మార్చాలని గతంలో ఎన్నో మార్లు విద్యుత్ శాఖ అధికారులకు రాతపూర్వకంగా దరఖాస్తులు చేసుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. లైన్ షిఫ్టింగ్ చేయడానికి అయ్యే ఖర్చును (షిఫ్టింగ్ అమౌంట్) కూడా తామే ఆన్‌లైన్ ద్వారా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని అధికారులకు మొరపెట్టుకున్నా.. వారిలో కనీస చలనం లేకపోవడం గమనార్హం. కళ్ళు తెరిచేది ఎప్పుడు?"ఎన్నోసార్లు వినతులు ఇచ్చాం, చేతులు జోడించి వేడుకున్నాం. అయినా స్థానిక అధికారులకు నమ్మకం లేనట్లు, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. భారీ ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక కళ్ళు తెరుస్తారా?" అని కాలనీ నివాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఈ ప్రమాదకర విద్యుత్ లైన్‌ను ఇండ్ల మధ్య నుండి తొలగించాలని, లేనిపక్షంలో విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

- మృతుల కుటుంబాలకు పరామర్శ

- పాముకాటుకు గురైన మహిళకు ఆత్మీయ పలకరింపు

నాగారం, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి.

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ నాగారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. నాగారం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పలయ్య గౌడ్ తండ్రి అంజయ్య గౌడ్ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా చిప్పలపల్లి యాదగిరి తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఫణిగిరి గ్రామంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకుడు తిగుళ్ల యాదగిరి తల్లి లక్ష్మి ఇటీవల ప్రమాదవశాత్తు పాముకాటుకు గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను గాదరి కిశోర్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్టసమయాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, శోభన్ బాబు,అంబయ్య, కిరణ్, మనీ కుమార్, జానీ ప్రసాద్, మల్లయ్య, జోషి, నాయకులు టిఆర్ఎస్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.